RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 12 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 167 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



మేధో సంపత్తి వివాదాలకు ఆ హైకోర్టే శరణ్యం అనుకోవడం భ్రమ

- 'ఫోరమ్ షాపింగ్'పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఫోరమ్ షాపింగ్ లేదా లిటిగేషన్ టూరిజం పోకడలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- కర్ణాటక, తమిళనాడుకు చెందిన సంస్థల వివాదాన్ని ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేయడంపై ఆక్షేపణ
- సంబంధిత ఐపీ దావాను ఢిల్లీ నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసిన సుప్రీం ధర్మాసనం
- హైకోర్టుల మధ్య ఎలాంటి అంతరాలు, క్రమానుగత వ్యత్యాసాలు ఉండవని స్పష్టీకరణ



కుల్గామ్‌లో సీఆర్‌పీఎఫ్ శిబిరంపై ఉగ్రదాడి

- ముగ్గురు జవాన్లకు గాయాలు!
- చెక్‌పోస్టు వద్ద మోటార్‌సైకిల్‌పై వచ్చి కాల్పులు.. ఇద్దరి పరిస్థితి విషమం!

తమ్మిడికుంటకు పునర్జీవం!

- 14 ఎకరాల నుంచి తిరిగి 30 ఎకరాలకు విస్తరణ.. రూ.20 కోట్లతో అభివృద్ధి
- చెరువుల పరిరక్షణకు రాజకీయాలకతీతంగా సహకరించాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- నాగార్జున ఉదారత అభినందనీయం.. నిజ జీవితంలోనూ హీరోనేనని ప్రశంస
- త్వరలో తమ్మిడికుంట వద్దే సినిమా షూటింగ్: అక్కినేని నాగార్జున
- ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇళ్లు కోల్పోయిన 34 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు



హైదరాబాద్:

హైదరాబాద్‌లో చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో మరో కీలక ముందడుగు పడింది. ఆక్రమణలతో కుంచించుకు పోయిన మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువుకు తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేలా హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో 14 ఎకరాల నుంచి తిరిగి 30 ఎకరాల విస్తీర్ణానికి పునరుద్ధరించిన చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి - మిగతా3లో



తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులు

- వచ్చే ఏడాది నుంచే 10+2 విధానం!
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త విద్యా విధానం అమలు చేయాలని సీఎం ఆదేశాలు
- 9 నుంచి 12వ తరగతి వరకు ప్రత్యేక విద్యా ప్రణాళిక
- 12వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం
- విద్యార్థులకు నష్టం కలగకుండా సంస్కరణలు చేపట్టాలి: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ విద్యారంగంలో కీలక సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో 10ం2 విద్యా విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధునిక అవసరాలు, మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సూచించారు. బోధి పెవిలియన్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. తొమ్మిదో తరగతి నుంచి - మిగతా3లో



రైతులకు కేంద్రం భారీ ఊరట..

- రూ.62,370 కోట్ల ఎరువుల సబ్సిడీకి ఆమోదం!
- రబీ 2026-27 సీజన్‌కు భారీగా నిధుల కేటాయింపు..
- డీఏపీ బస్తా ధర రూ.1,350గానే కొనసాగింపు!
- ముద్రా రుణాలకు మరో ఐదేళ్ల పొడిగింపు..
- స్టాండప్ ఇండియా పథకానికీ గ్రీన్ సిగ్నల్!
- యుగే యుగీన్ మ్యూజియానికి రూ.3,230 కోట్లు..
- నోయిడా మెట్రో విస్తరణకు రూ.2,390 కోట్లు!

రామమందిర విరాళాల లెక్కలు బయటపెట్టాలి

- విరాళాల సేకరణ నుంచి లెక్కింపు వరకు అవకతవకల ఆరోపణలు..
- సమగ్ర దర్యాప్తునకు జైరాం రమేశ్ డిమాండ్!
- 2021లోనే అక్రమాలపై ఫిర్యాదు చేశారంటూ ప్రస్తావన..
- ఫిర్యాదు చేసిన అధికారినే తొలగించారని ఆరోపణ!
- ఎస్ఐటీ నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదు?
- మోదీ, యోగి ప్రభుత్వాలపై కాంగ్రెస్ నేత ప్రశ్నలు!





విదేశీయులకు వీసా విధానంలో భారీ మార్పులు

- 13 కేటగిరీలు 9కి కుదింపు!
- ఉప విభాగాలు 49 నుంచి 23కి తగ్గింపు..
- దరఖాస్తు ఫారాల్లో 70 శాతం వరకు ఫీల్డ్స్ తొలగింపు!
- వీసా ప్రక్రియను సరళతరం చేసిన కేంద్ర హోం శాఖ..
- విదేశీ సందర్శకులకు మరింత సులభంగా అనుమతులు!

ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లా?

- నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ ఆగ్రహం
- కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు..
- ఇది ప్రకృతి కరువు కాదు, పాలకులు తెచ్చిన కరువు
- కన్నెపల్లి పంపులు ఎందుకు ప్రారంభించడం లేదు?
- రైతుల కన్నీళ్ల కంటే నా గడ్డంపైనే సీఎం దృష్టి: కేటీఆర్
- పెండింగ్ రుణమాఫీ పూర్తి చేయాలి.. వ్యవసాయ రుణాలు రీషెడ్యూల్ చేయాలి



నిర్మల్

రైతుల సంక్షేమం కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజకీయాలే ముఖ్యమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి ఒక్కటే కారణం కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా కారణమని ఆరోపించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నీటిని ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోస్తుంటే.. తెలంగాణలో మాత్రం అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకోవడం లేదని మండిపడ్డారు. బుధవారం నిర్మల్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో ఆయన మాట్లాడారు. పట్టిసీమ వద్ద ఏపీ నీటిని ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి వద్ద తెలంగాణ ప్రభుత్వం పంపులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుల కన్నీళ్లు తుడవాల్సిన సీఎం.. తన గడ్డం - మిగతా3లో

ఎల్‌నినో దెబ్బకు యాసంగి సాగుకు బ్రేక్!

నీటి కొరత భయంతో ఆరుతడి పంటల వైపు రైతుల చూపు

వరి సాగుకు వెనుకంజ.. నూనెగింజలు, పప్పుధాన్యాలకే ప్రాధాన్యం

గతేడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణంలో భారీ తగ్గుదల

జలాశయాల్లో తగ్గిన నీటి నిల్వలు.. భూగర్భ జలాలపైనా ప్రభావం

హైదరాబాద్:

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు తెలంగాణలో యాసంగి సాగుపై ప్రభావం చూపుతున్నాయి. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, విద్యుత్తు సరఫరాపై ఆందోళనలు రైతులను వరి సాగుకు దూరం చేస్తున్నాయి. ఆయకట్టు ప్రాంతాల్లోనూ సాగునీటి సరఫరాపై స్పష్టత లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా వరి నాట్లు ఆశించిన స్థాయిలో మొదలుకాలేదు. బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో మాత్రమే పరిమితంగా వరి సాగు చేపడుతున్నారు. వ్యవసాయ శాఖ గణాంకాల - మిగతా3లో



అయోధ్యలో అద్భుత రామ్ దర్బార్

- 220 టన్నుల ఇసుకతో ప్రపంచ రికార్డు!
- 58 అడుగుల పొడవు.. 20 అడుగుల ఎత్తుతో భారీ సైకత శిల్పం!
- ఏడు రోజుల పాటు శ్రమించిన కళాకారుడు మధురేంద్ర కుమార్ బృందం..
- బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు!
- సరయూ తీరంలో కనువిందు చేస్తున్న రామమందిర నమూనా..

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ నగరాల హవా.. విశాఖకు అగ్రతాంబూలం

- స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 ర్యాంకింగ్స్
- 10 లక్షల జనాభా కేటగిరీలో గ్రేటర్ విశాఖకు మొదటి స్థానం
- దేశంలోనే 3వ అత్యంత స్వచ్ఛమైన నగరంగా విజయవాడ
- 3 నుంచి 10 లక్షల జనాభా విభాగంలో గుంటూరుకు 3వ ర్యాంకు
- దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా నవీ ముంబై ఎంపిక

మహాన్ న్యూస్

నక్కవాగు నీటి దోపిడీపై ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమా కొలెంట్ పరిశ్రమకు లక్షల లీటర్ల నీటి తరలింపు..

అధికారుల పర్యవేక్షణ లోపమే

జిల్లా వాణి కథనాలతో కదిలిన యంత్రాంగం.. ఇప్పుడు నీటి వినియోగ మీటర్ల తనిఖీలు, ఇంతకాలం ఏం చేశారు?

2022 నుంచి వినియోగించిన నీటికి జరిమానాతో సహా బకాయిలు వసూలు చేయాలని గ్రామస్థుల డిమాండ్



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :11

ప్రకృతి ప్రసాదించిన నక్కవాగు నీరు ప్రజల అవసరాలకు, పర్యావరణ సమతుల్యతకు ఉపయోగపడాల్సింది పోయి.. ఓ ప్రైవేట్ రసాయన పరిశ్రమ అవసరాలకు తరలిపోతున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. నక్కవాగు పరిసర ప్రాంతంలో ఉన్న కొలెంట్ రసాయన పరిశ్రమ భారీ మోటార్ల సహాయంతో లక్షల లీటర్ల నీటిని తోడుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే నీటిని వినియోగిస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. రెండేళ్లుగా నీటి తరలింపు.. అధికారులకు తెలియదా? స్థానికుల కథనం ప్రకారం.. 2022 నుంచి కొలెంట్ పరిశ్రమ నక్కవాగు నుంచి భారీ మొత్తంలో నీటిని పంపింగ్ చేస్తూ పరిశ్రమ అవసరాలకు వినియోగిస్తోంది. ఒకవైపు వాగులోకి రసాయన వ్యర్థ జలాలు విడుదలవుతున్నాయనే ఆరోపణలు ఉండగా, మరోవైపు అదే వాగులోని నీటిని పరిశ్రమకు తరలిస్తున్నారనే అంశం తీవ్ర చర్చకు దారితీస్తోంది. పరిశ్రమ నీటిని వినియోగించుకోవాలంటే సంబంధిత ఇరిగేషన్ శాఖ అనుమతులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అయితే ఇంతకాలం నీటి వినియోగంపై అధికారులు పర్యవేక్షణ ఎందుకు చేపట్టలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లా వాణి కథనాలతోనే అధికారుల్లో కదలికలా? నక్కవాగు నీటి వినియోగం, పరిశ్రమ చేస్తున్న నీటి తరలింపుపై జిల్లా వాణివరుస కథనాలు ప్రచురించడంతో ఇరిగేషన్ అధికారుల్లో కదలిక మొదలైనట్లు తెలుస్తోంది. తాజాగా ఈఈ భీమ్‌రావు, డీఈ రవీందర్ నీటి వినియోగానికి సంబంధించిన మీటర్లను తనిఖీ చేసినట్లు సమాచారం. అయితే ఈ తనిఖీలు ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చాయి? గత రెండేళ్లుగా నీటి వినియోగాన్ని పరిశీలించాల్సిన బాధ్యత అధికారులకు లేదా? అనే ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? ప్రభుత్వానికి రావాల్సిన నీటి వినియోగ రుసుము వసూలు కాకపోతే అది ప్రజాధనానికి నష్టమే. పరిశ్రమ ఎంత నీటిని వినియోగించింది? ఎప్పటి నుంచి వినియోగిస్తోంది? అనుమతులు ఉన్నాయా? మీటర్లు ఏర్పాటు చేశారా? వినియోగానికి సంబంధించిన రికార్డులు నిర్వహించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. పరిశ్రమ యాజమాన్యం నుంచి వచ్చే ప్రయోజనాల కారణంగానే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే అధికారులపై వస్తున్న ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది. పరిశ్రమకు అనుకూలంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. 2022 నుంచి నీటి బకాయిలు వసూలు చేయాలి! ప్రస్తుతం చేపడుతున్న మీటర్ల తనిఖీలతోనే ఈ వ్యవహారాన్ని ముగించకుండా, గతంలో వినియోగించిన నీటి పరిమాణాన్ని కూడా లెక్కించాలని గ్రామస్థులు కోరుతున్నారు. 2022 నుంచి ఇప్పటివరకు పరిశ్రమ ఎన్ని లక్షల లీటర్ల నీటిని వినియోగించిందో శాస్త్రీయంగా నిర్ధారించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీటి వినియోగ రుసుముతో పాటు వర్తించే జరిమానాలను వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొంటారా? ప్రభుత్వ ఆస్తులు, సహజ వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇరిగేషన్ శాఖ అధికారులదే. ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన వాగు నీరు పరిశ్రమ అవసరాలకు తరలిపోతుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది. మీడియా కథనాలు వస్తేనే తనిఖీలు చేపట్టడం కాకుండా నిరంతర పర్యవేక్షణ ఎందుకు చేయలేకపోయారో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి. నక్కవాగు నీటి వినియోగంపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, పరిశ్రమ అనుమతులు, నీటి మీటర్ల రికార్డులు, గత రెండేళ్ల వినియోగ వివరాలను బహిర్గతం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సహజ వనరులను కాపాడాల్సిన అధికారులు ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారా? లేక పరిశ్రమల నీటి వినియోగంపై తనిఖీలు కేవలం పత్రాలకే పరిమితం అవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు

మహా న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :11 జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) గారి కుమారుడు శ్రీ భారత్ సాయి రెడ్డి (దత్తు) గారి వివాహ వేడుకల సందర్భంగా, ఈరోజు డాక్టర్ మహేశ్వర సిద్ధాంతి గారి పర్యవేక్షణలో పెళ్లి ప్రాంగణం మరియు వేదికను పరిశీలించడం జరిగింది. అలాగే మన కార్యకర్తలకు వివాహ పత్రికలను సకాలంలో అందజేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వర సిద్ధాంతి గారు, తోపాజీ అనంతకృష్ణ గారు, శ్రీహరి గారు, సుధాకర్ గారు తదితరులు పాల్గొన్నారు.



దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్.. మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి



మహాన్ న్యూస్, దుబ్బాక,నవంబర్ 11: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి సూచించారు. రైతులకు పంటకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించాలని, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహకారం అందించాలని ఐకేపీ సిబ్బందికి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని కొంగరి రవి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన అనంతరం సంబంధిత వివరాలను ఆన్‌లైన్ ట్యాబ్ లేదా ట్రక్ షీట్‌లో అధికారులు నమోదు చేస్తారని వివరించారు. ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ), బోనస్ మొత్తాలను విడివిడిగా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. కావున రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు అర్హత మేరకు బోనస్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మట్ట కిషన్‌రెడ్డి, ఆకుల భరత్, కడుదూరి నరేందర్‌రెడ్డి, మెట్ల సంజీవ్, చర్లపల్లి బాల్‌రెడ్డి, పర్స నర్సింలు, మహమ్మద్ అజీజ్, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీరామ్ సరస్వతి, నరేందర్, ఐరేని అఖిల, సాయి తేజ గౌడ్, తునికి సురేష్, నాయకులు కొండె స్వామిరెడ్డి, శ్రీనివాస్, చారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీఐ బిగ్ అలర్ట్: డిసెంబర్ 31 వరకు బ్యాంక్ అకౌంట్ కేవైసీ అప్డేట్ గడువు



నవంబర్ 11. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) బ్యాంక్ ఖాతాదారులకు కీలక సూచన చేసింది. ప్రతి ఖాతాదారుడు డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా కేవైసీ (ఖ్‌జ) అప్డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది. ఖాతా సేవలు నిరంతరాయంగా సాగాలంటే ఈ గడువులోగా ప్రక్రియ పూర్తి చేయడం తప్పనిసరి. కేవైసీ పూర్తి చేయని పక్షంలో ఖాతాలు ఇనాక్టివ్గా మారి లావాదేవీలు నిలిచిపోతాయని ఆర్బీఐ హెచ్చరించింది. నకిలీ మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆన్లైన్ ద్వారా మాత్రమే వివరాలు అప్డేట్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.

పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌లి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :11 సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దాంపత్య జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కుమార్, జీవీ శ్రీనివాస్, కసిని శ్రీకాంత్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

అష్ట లోబయటపడ్డ పురాతన విగ్రహాలు



ముధోల్ మండలంలో ని అష్ట గ్రామంలో పాత ఊర్లో వి బి జిరాంజీ పథకం కింద ఫారం పండు పనులను ఉపాధి కూలీలు చేపడుతుండగా బుధవారం రోజు పురాతన విగ్రహాలు బయటపడ్డాయి ఈ విషయాన్ని వెంటనే కూలీలు స్థానిక సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ కు సమాచారం అందించారు వెంటనే సర్పంచ్ అక్కడకి చేరుకొని మిగతా పనులు చేయించడంతో ఈ విగ్రహాలు దర్శనమిచ్చాయి శివలింగం నంది కాలభైరవ రూపంతో పాటు మరిన్ని పురాతన విగ్రహాలు బయటపడ్డాయి దీంతో ఉపాధి కూలీలు పురాతన విగ్రహాలకు పూజలు నిర్వహించారు విగ్రహాలు బయటపడటంతో సర్పంచ్ స్పందించారు తాత్కాలిక పనులు చేపట్టి భక్తులు దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లుచేస్తామని సర్పంచ్ తెలిపారు

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం.. నర్రా రాజిరెడ్డి



మహాన్ న్యూస్, మిరుదొడ్డి,నవంబర్ 11: ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచర్ల విజయేందర్‌గౌడ్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్రా రాజిరెడ్డి బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకుడి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమాగౌడ్, సుదర్శన్, కిష్టాగౌడ్, రామకృష్ణ, కనకరాజు, కుమార్, పరశురాములు, కిష్టయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం ఐదుగురికి గాయాలు



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.చేఫ్ ఎడిటర్. 11-11-2026.
ఔటర్ రింగ్ రోడ్డుపై ముత్తంగి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఫార్చునర్ కారు (నంబర్: ఖా 07 ళ్గి 8643) డ్రైవర్ కొల్లూర్ గ్రామం రాగానే అకస్మాత్తుగా ఎలాంటి జాగ్రత్తలు లేకుండా బ్రేకులు వేయడంతో, అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న మారుతి బ్రెజ్జా కారు (నంబర్: ఖా 09 జుఖ 2598) అదుపుతప్పి ఫార్చునర్ కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బ్రెజ్జా కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన విట్టల్ రెడ్డి (47), స్వర్ణలత (37), ప్రసన్న (13), కరుణాకర్ రెడ్డి (11), వేదాన్ని (9) గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి స్వర్ణలత ఇచ్చిన ఫిర్యాదు/వాంగ్మూలం మేరకు ఫార్చునర్ కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టడమైనది. --- కొల్లూరు పోలీస్ స్టేషన్, సైబరాబాద్

గ్రామ పంచాయతీ కార్మికుడి తో వ్యవసాయ పనులు చేయించుకుంటున్న సర్పంచ్..



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామ పంచాయతీ లో కార్మికుడి తో సొంత వ్యవసాయ పనులు చేయించుకున్నారు.ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిని వివరణ కోరగా మాట దాట వేస్తూ సదరు వ్యక్తి ఈరోజు ఆన్ డ్యూటీ లో ఉన్నారని, పంచాయతీ పనులు చేస్తున్నారని బదులిచ్చారు. , సెక్రటరీ, సర్పంచ్ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మహాన్ న్యూస్

త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

-హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణుల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు.



ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

భూ రీసర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి







-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానం పంచితే సంఘర్షణ తగ్గుతుంది,

నవంబర్ 11. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. ప్రయోగశాలలో పుట్టిన ఒకే ఆవిష్కరణ కొన్నిసార్లు రోగులకు జీవితాన్నిచ్చినట్లు, మరికొన్నిసార్లు యుద్ధభూమిలో విధ్వంసానికి దారితీసినట్లు చరిత్ర చెబుతోంది. విజ్ఞానానికి స్వభావంలో మంచి--చెడు లేవు; దాన్ని ఎవరు, ఏ ఉద్దేశంతో వాడుతున్నారనేదే నిజమైన ప్రశ్న. మానవాళి ఎదుర్కొంటున్న యుద్ధాలు, వాతావరణ సంక్షోభం, ఆహార అసమతుల్యత, వ్యాధుల వ్యాప్తి వంటి సమస్యలకు సమాధానం కేవలం కొత్త యంత్రాల్లో లేదు; ఆ జ్ఞానాన్ని ఎలా పంచుకుంటాం, ఎవరి కోసం వాడుతాం? అనే నిర్ణయంలో కూడా ఉంది. 1988 డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ 43/61 తీర్మానం ద్వారా నవంబర్ 11 పడే వారాన్ని ప్రతి ఏడాదీ అంతర్జాతీయ విజ్ఞాన-శాంతి వారోత్సవంగా ప్రకటించింది. దీని మూల ఉద్దేశం విజ్ఞాన ప్రగతి, సాంకేతిక అభివృద్ధి శాంతి--భద్రతకు ఎలా దోహదపడతాయో ప్రజలకు అర్థం చేసుకోవడానికి వేదిక కల్పించడమే. విజ్ఞానం అంటే ప్రయోగశాలల్లో జరిగే పరీక్షలు, సూత్రాలు, యంత్రాలు మాత్రమే కాదు. ఒక గ్రామంలో తాగునీటి నాణ్యతను తనిఖీ చేసే సాధారణ పరికరం, రైతుకు వర్షాన్ని ముందుగా తెలియజేసే అంచనా, ప్రమాదకర వ్యాధిని గుర్తించే పరీక్ష, భూకంపం తర్వాత ప్రాణాలు కాపాడే రెస్క్యూ సాంకేతికత-ఇవన్నీ విజ్ఞానమే. అలాగే శాంతి అంటే కేవలం యుద్ధం ఆగడం కాదు. పిల్లలకు పాఠశాల దొరకడం, తల్లిదండ్రులకు ఉద్యోగ అవకాశం లభించడం, రైతుకు న్యాయమైన ధర దొరకడం, ప్రజలకు వైద్యసేవ అందడం-ఇవన్నీ శాంతి నిర్మాణంలో భాగమే. విజ్ఞానం ఈ రెండింటినీ కలుపుతుంది. చరిత్రలో విజ్ఞానానికి రెండు ముఖాలు కనిపిస్తాయి. ఒకవైపు టీకాలు, యాంటీబయాటిక్స్, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఉపగ్రహ వాణిజ్యం, సౌర విద్యుత్, నీటి శుద్ధి సాంకేతికత వంటి ఆవిష్కరణలు కోట్లాది ప్రజల జీవితాలను మెరుగుపరిచాయి. మరోవైపు అణుశక్తి, రసాయనిక ఆయుధాలు, డ్రోన్లు, సైబర్ దాడులు, నిఘా సాంకేతికత వంటి అంశాలు యుద్ధానికి కొత్త రూపాలు ఇచ్చాయి. అందుకే విజ్ఞానాన్ని కేవలం ప్రశంసించడం లేదా భయపడటం సరిపోదు; దానికి స్పష్టమైన నీతి, బాధ్యత, పారదర్శకత అవసరం. వాతావరణ మార్పు దీనికి మంచి ఉదాహరణ. భూమి వేడెక్కుతున్న కారణంగా కరువు, వరదలు, తీరప్రాంత ప్రమాదం, ఆహార కొరత పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఒకే దేశానికి పరిమితం కాదు; ఒక ప్రాంతంలో పంట నష్టం జరిగితే మరో ప్రాంతంలో ధాన్యం ధర పెరుగుతుంది. నీరు తగ్గితే గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అందుకే శాస్త్రవేత్తలు వాతావరణ మార్పును అంచనా వేయడం, కరువు--వరద నిర్వహణకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు తయారు చేయడం, తడి నేలలను పరిరక్షించడం, సౌర--పవన శక్తిని అభివృద్ధి చేయడం వంటి పనులు చేస్తున్నారు. ఇవి పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు; భవిష్యత్తులో సంఘర్షణలను నివారించే శాంతి చర్యలు కూడా. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల అంచనా, స్థానిక పంటల మెరుగుదల వంటి ప్రయత్నాలు ప్రజల జీవనాన్ని మార్చాయి. దక్షిణాసియాలో తుఫాను హెచ్చరిక వ్యవస్థలు, తీర ప్రాంత రక్షణ ప్రణాళికలు, వ్యాధి నిఘా విధానాలు లక్షలాది ప్రాణాలను కాపాడగలిగాయి. ఐరోపా, అమెరికా, ఆసియా దేశాల పరిశోధకులు కలిసి వ్యాధుల జన్యు సంకేతాన్ని అధ్యయనం చేయడం, టీకాలను వేగంగా తయారు చేయడం, వైద్య డేటాను పంచుకోవడం వంటి అనుభవాలు సహకారం ఎంత ముఖ్యమో నిరూపించాయి. సరిహద్దులు వేరైనా వ్యాధి, వరద, కరువు, వాయు కాలుష్యం వంటి సమస్యలు మాత్రం మానవాళి మొత్తాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే పరిజ్ఞానాన్ని ఒక దేశం మాత్రమే భద్రంగా ఉంచుకోవడం కంటే, అవసరమైన చోట పంచడం నైతిక బాధ్యత. ఓపెన్ సైన్స్ ఈ దిశలో కీలకమైన భావన. ఒక దేశంలో అభివృద్ధి చేసిన వ్యాధి నిర్ధారణ పద్ధతి మరో దేశంలో ప్రాణాలను కాపాడగలదు. ఒక ప్రాంతంలో అభివృద్ధి చేసిన నీటి శుద్ధి పద్ధతి మరో ప్రాంతంలో రోగాలను తగ్గించగలదు. అయితే ఈ పంపిణీ అందరికీ అందుబాటులో ఉండాలంటే పేదరికం, భాష, డిజిటల్ అంతరాలు, మౌలిక సదుపాయాల లోపం వంటి అడ్డంకులను కూడా పరిగణించాలి. లేకపోతే విజ్ఞానం కొన్ని చేతుల్లోనే నిలిచిపోతుంది. విజ్ఞానం మానవుడికి శక్తినిచ్చింది; కానీ ఆ శక్తిని ఎలా వాడాలో నేర్పించే బాధ్యత మానవుడిదే. ఒక పరిశోధన ఔషధంగా మారితే జీవితాలు రక్షించబడతాయి; అదే పరిశోధన యుద్ధ సామగ్రిగా మారితే జీవితాలు నాశనమవుతాయి. అందుకే విజ్ఞానానికి మానవత్వం కంచె వేయాలి. ప్రపంచంలో సంఘర్షణలు తగ్గాలంటే ఆయుధాల పోటీకి బదులు పరిశోధనకు, విద్యకు, ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు పెట్టుబడి పెరగాలి. జ్ఞానం ఒక దేశానికి మాత్రమే చెందిన ఆస్తి కాదు; అది మానవాళి వారసత్వం. దాన్ని పంచుకునే చోట శాంతి పులకిస్తుంది; దాన్ని కప్పిపెట్టే చోట అనుమానం పెరుగుతుంది. కాబట్టి విజ్ఞానాన్ని మానవత్వానికి వెలుగుగా మార్చడమే ఈ తరం ముందున్న అసలు సవాలు./ నవంబర్ 9--15 అంతర్జాతీయ విజ్ఞాన--శాంతి వారోత్సవం



ఆపదలో ఉన్న పాలం సైదులు ముదిరాజ్ కుటుంబానికి అండగా నీలం మధు ముదిరాజ్!

నవంబర్ 11. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించిన నీలం మధు ముదిరాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ నాయకులు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ముదిరాజ్ సంఘ నాయకుడు పాలం సైదులు ముదిరాజ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ గారు స్థానిక ముదిరాజ్ సంఘ నాయకుల ద్వారా ఆయన కుటుంబానికి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించారు. స్థానిక ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు నిరంజన్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ సంఘాల్లో పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాయకులకు, ఆపదలో ఉన్న ముదిరాజ్ కుటుంబాలకు నీలం మధు ముదిరాజ్ గారు అండగా నిలుస్తున్నారని స్థానిక నాయకులు కొనియాడారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్ గారికి పాలం సైదులు కుటుంబ సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ? ఆపదలో ఉన్న ముదిరాజ్ బిడ్డకు అండగా నీలం మధు ముదిరాజ్!



పెన్షనర్లకు అలర్ట్: నవంబర్ 30లోగా లైఫ్ సర్టిఫికేట్ తప్పనిసరి



నవంబర్ 11. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. పెన్షనర్లందరికీ కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. పింఛను పొందే వారు ప్రతి ఏటా సమర్పించాల్సిన జీవిత ధృవీకరణ పత్రం (లైఫ్ సర్టిఫికేట్) సమర్పించడానికి నవంబర్ 30 వరకు మాత్రమే గడువు ఇచ్చింది. ఈ గడువులోగా ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో పెన్షన్ నిలిచిపోతుందని స్పష్టం చేసింది. సీనియర్ సిటిజన్లు ఎక్కడికీ వెళ్లకుండానే ఉమాంగ్ యాప్, జీవన్ ప్రమాణ్ యాప్ లేదా పోస్టల్ శాఖ డోర్‌స్టెప్ సేవలను ఉపయోగించి ఆన్లైన్ ద్వారా ఇంట్లోనే సులభంగా డిజిటల్ సర్టిఫికేట్ సమర్పించవచ్చు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి ఐపీఎస్ బి పూర్ణచంద్రరావు గారితో కర్నాటి కలయిక



ఈరోజు పెద్దలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి ఐపీఎస్ బీ పూర్ణచంద్రరావు గారిని కలవడం జరిగింది, బీసీలకు తీరని అన్యాయాలు జరుగుతున్నాయి అని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా బీసీల వాటాలు బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు వారితో పాటు అప్పటి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారు వారు ఇద్దరూ సంయుక్త ప్రకటన చేసినందున మా బీసీ సమాజం పూర్తిగా నమ్మి గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి మా బీసీల ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎన్నుకోబడిన బీసీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్న మా బీసీల ఊసు లేదు మా బీసీల ముచ్చట లేదు అని చెప్పడానికి చాలా విచారణ వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు సమావేశంలో బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం చైర్ పర్సన్ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్పర్సన్ బాలగోని బాలరాజు గౌడ్ గారు మరియు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి డి పూర్ణచంద్రరావు గారు వారి ప్రసంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను మరియు ఆదివాసి వర్గాలను అట్టడుగు వర్గాలను అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ఒక పొలిటికల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని ముక్తకంఠంతో అక్కడ విచ్చేసిన వక్తలు చెప్పడం జరిగింది. మరి ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ మేధావులు బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి రాజకీయ నాయకులు మరియు తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యమ నాయకులు మరియు మేధావులు కవులు కళాకారులు అందరు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియపరిచినారు మరియు మీ యొక్క కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం జరిగింది కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు ఫీచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పెద్దలు మాజీ ఐఏఎస్ టి చిరంజీవి గారు మరియు మాజీ డిజిపి బి పూర్ణచందర్రావు గారు మాజీ ఐఏఎస్ ప్రభాకర్ గారు ఆ ఇలి వెంకన్న గౌడ్ బైరి శేఖర్ మరియు బీసీ మేధావుల కమిటీ సభ్యులు బిసి పొలిటికల్ ఫ్రంట్ సభ్యులు చాలామంది బీసీ నాయకులు పాల్గొని ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. భవిష్యత్తు కార్యచరణ అతి త్వరలో ప్రకటిస్తానని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్పర్సన్ మాజీ ఐఏఎస్ పెద్దలు చిరంజీవి గారు ప్రకటించడం జరిగింది

మహాన్ న్యూస్

శ్రీరామ్ రాజగోపాల రామస్వామి గారి పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

శ్రీరామ్ రాజగోపాల రామస్వామి గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 10 నవంబర్ 1957 రోజున ఒక భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఆయన బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో ప్రొఫెసర్ గా ఉన్నారు. మరియు గతంలో హైదరాబాద్లోని టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ టి ఐ ఎఫ్ ఆర్ సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ డైరెక్టర్గా పని చేసినాడు పుట్టింది 10 నవంబర్ 1957 ప్రస్తుత వయసు 69 సంవత్సరంలో విద్య మేరీ ల్యాండ్ విశ్వవిద్యాలయం చికాగో విశ్వవిద్యాలయం అవార్డులు ఇన్ఫోసిస్ బహుమతి శాంతి స్వరూప్ భట్ నగర్ సైన్స్ మరియు టెక్నాలజీ బహుమతి క్షేత్రాలు సైంద్రాంతిక భౌతిక శాస్త్రం పని ప్రదేశాలు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ టి ఐ ఎఫ్ ఆర్ ద్రవ పొరలలో ఘన పదార్థం వంటి ప్రవర్తన స్పెక్ట్రిక్ లో దిగుబడి ఒత్తడి సిద్ధాంతం 1983 డాక్టరేట్ విద్యార్థులు మౌనిత దాస్ విద్య రామస్వామి ఢిల్లీలోని బారా కంబ రోడ్డులోని మాటలను స్కూల్లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఆ తర్వాత మేరీ ల్యాండ్ విశ్వవిద్యాలయానికి వెళ్లాడు అక్కడ ఆయనకు 97లో భౌతిక శాస్త్రంలో అత్యున్నత గౌరవాలతో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ లభించింది ఆయన చికాగోలో విశ్వవిద్యాలయంలో సైన్స్దాంతిక భౌతిక శాస్త్రంలో తన పిహెచ్డిని పూర్తిచేసి 1983లో పట్టభద్రుడు అయ్యాడు ఆయన పెన్సిల్ వేనియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ డాక్టర్ ఓరల్ పరిశోధన పూర్తి చేసినాడు పరిశోధన రామస్వామి ఒక సైంద్రాంతిక పెట్ట అతని పరిశోధన అసమర్థుల్య సాంఘిక భౌతిక శాస్త్రం మృతుపదార్థం ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రం మరియు జీవ భౌతిక శాస్త్రాలను పరిశీలిస్తుంది అతని పరిశోధన క్రియాశీల పదార్థం అనే రంగాన్ని స్థాపించడానికి సహాయపడింది ఏది స్థానిక శక్తి ప్రవేశాన్ని స్వయం ప్రతిపత్తి గల చరణంగా మార్చే వస్తువుల చలనచితల మరియు సంబంధిత సామూహిక ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది కణం నుండి సముద్రం వరకు ఉన్న స్థాయిలలో స్వయం చాలీసా జీవిత సస్పెన్షన్స్ అమెరికా ప్రవాహం యాంత్రిక మరియు సంఖ్యాక లక్షణాలను నియంత్రించే హైడ్రో డైనమిక్ సమీకరణాలు రూపొందించినందుకు అతను విస్తృతంగా ప్రసిద్ధి చెందినాడు స్థూల స్థాయిలో అమర్చబడిన ఈత కొట్టే బ్యాక్టీరియా సమూహాలు అసాధ్యం మరియు ఒక ద్రవానికి ఈతగాలను జోడించడం ద్వారా స్థితను ఎంతైనా చిన్నదిగా చేయవచ్చు అనే కీలకంచనాలు చాలిక చలనం యొక్క నిర్జీవ అనుకరణలపై అతని అంత దృష్టి కీము టాకీస్ కొల్లాయిడ్ రూపకల్పన సూత్రాలకు సమూహాలలో భారీ సంఖ్య హెచ్చుతగ్గులను గమనించిన మొదటి ప్రయోగశాలకు మరియు అతి తక్కువ సంఖ్యలో చలించే భాగాలతో సమూహాల సృష్టికి దారితీసింది అవార్డులు మరియు గౌరవాలు ఆయన తన పరిశోధనకు అందుకున్న అవార్డులలో 2000 లో సైన్స్ అండ్ టెక్నాలజీకి శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైస్ మరియు 2011లో ఫిజికల్ సైన్సెస్ కు ఇన్ఫోసిస్ ప్రైస్ ఉన్నాయి ఆయన 2014లో ఇన్ఫోసిస్ ప్రైస్ కోసం ఫిజికల్ సైన్సెస్ జూరీలో కూడా పనిచేసినడు ఆయన 2016లో రాయల్ సొసైటీ ఎఫ్ ఆర్ ఎస్ ఫెలో గా ఎన్నికయ్యాడు ఆయనకు 2016 సంవత్సరానికి గాను హెచ్ కె ఫీ రోడియా అవార్డులలో ఒకటి లభించింది ఆయన 2025లో యూఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్స్ యొక్క అంతర్జాతీయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు ఈరోజు శ్రీరాం రామస్వామి గారి జన్మదినం



సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారు చేసిన శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

హెచ్ఎంటి రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

--- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



మహా న్ న్యూస్ నవంబర్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. హెచ్ఎంటి సంస్థల్లో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ గ్రా ట్యూటీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగులు ఈరోజు హైదరాబాదులోని హెచ్ఎంటి కార్యాలయం ఎదుట నిరసన కార్య క్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హెచ్ఎంటి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కోన శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఉద్యోగులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రిటైర్డ్ ఉద్యోగులకు కావలసిన పి పి గ్రాట్యుటీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు స్థానిక బిజెపి నాయకుడు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో ప్రస్తావించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు అదేవిధంగా హెచ్ఎంటి కి చెందిన భూములు అన్యాకాంతమవుతూ కబ్జాలకు గురవుతున్నాయని సంస్థ ఆస్తులపై పరిరక్షించాల్సిన బాధ్యత హెచ్ఎంటి యజమాన్యంపై ఉందని గుర్తు చేశారు ఈ నిరసన కార్యక్రమంలో హెచ్ఎంటి రిటైర్డ్ ఉద్యోగుల జేఏసీ సభ్యులు సభ్యులు జీవీ నారాయణరెడ్డి రాములు మధు కృష్ణ రవీందర్ యాదయ్య కుమారస్వామి మహేందర్ మాల్యాద్రి ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీవత్రామ్ భగవాన్ దాస్ కృపాలాని గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

జేబీ కృపాలిని గా పిలువబడు జీవత్రామ్ భగవాన్ దాస్ కృపాలిని గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 11 నవంబర్ 1888 రోజున మరణము 19 మార్చ్ 1982 ఆచార్య కృపాలానిగా ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ రాజకీయ నాయకుడు 1947లో అధికార మార్పిడి సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసినందుకు మరియు సుచీత కృపాలాని భర్తగా ఆయన ప్రత్యేకంగా ప్రసిద్ధి చెందినాడు కృపాలని ఒక పర్యావరణ వేత్త ఆధ్యాత్మికవేత్త మరియు స్వాతంత్ర కార్యకర్త ఆయన చాలా కాలం పాటు గాంధీ సోషలిస్టుగా ఉన్నారు. ఆయన స్వయంగా 1951లో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీని స్థాపించినాడు అది మరుసటి సంవత్సరం సోషలిస్ట్ పార్టీలో విలీనమై ప్రజా సోషలిస్టు పార్టీగా ఏర్పడింది ఆయన తన జీవిత చరమాంకంలో ఆర్థికంగా కుడి పక్ష భావజాలం గల స్వాతంత్రం పార్టీలో చేరినాడు లోక్సభ పార్లమెంటు సభ్యుడు పదవీకాలం 1967 నుండి 1971 వరకు పదవిలో ఉన్నాడు రెండవసారి 1962 నుండి 1967 వరకు పదవీకాలంలో ఉన్నాడు 1957 నుండి 1962 వరకు పదవీకాలంలో ఉన్నాడు 1952 నుండి 1957 వరకు పదవిలో ఉన్నాడు తాత్కాలిక పార్లమెంటు సభ్యుడు 1950 నుండి 1952 లో పనిచేశాడు రాజ్యాంగ సభ సభ్యుడు 1946 నుండి 1950 వరకు పదవీకాలం వ్యక్తిగత వివరాలు పుట్టింది 11 నవంబర్ 1888 హైదరాబాద్ బొంబాయి ప్రెసిడటన్సి బ్రిటిష్ ఇండియా భారతదేశం ప్రస్తుతం సింధు పాకిస్తాన్ మరణము మార్చి 1982 వయస్సు 93 సంవత్సరం అహ్మదాబాద్ గుజరాత్ భారతదేశం పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ ప్రజా సోషలిస్ట్ పార్టీ కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ స్వతంత్ర పార్టీ జీవిత భాగస్వామి సుచీత కృపాలిని విద్య విల్సన్ కళాశాల ఫెర్గు సన్ కళాశాల ముంబై విశ్వవిద్యాలయం వృత్తి రాజకీయ నాయకుడు దీనికి ప్రసిద్ధి చెందింది భారత స్వాతంత్ర ఉద్యమం ఆయన గాంధీకి సన్నిహితుడు అయ్యాడు మరియు ఒకానొక సమయంలో గాంధీ యొక్క అత్యంత ఆరాధకులలో ఒకడుగా ఉండేవాడు ఆయన దాదాపు ఒక దశాబ్దం పాటు ఐఎన్సి ప్రధాన కార్యదర్శిగా పనిచేసినాడు ఆయనకు విద్యారంగంలో పనిచేసిన అనుభవం ఉంది మరియు ఐ ఎన్ సి ని పునరుద్ధరించడానికి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు విధానపరమైన విషయాలపై పార్టీకి ప్రభుత్వానికి మధ్య తలెత్తిన వివాదాలు ప్రభుత్వంలోని సహచరులతో ఆయన సంబంధాలను ప్రభావితం చేసినాయి 1920లో నాటి సహాయ నిరాకరణ ఉద్యమాల నుండి 1970 నాటి అత్యవసర పరిస్థితి వరకు తరతరాల అసమ్మతి వాదులకు కృపాలా అని సుపరిచితమైన వ్యక్తి ఆయన భారత రాజ్యాంగ సభను ఉద్దేశించి ప్రసంగించిన మొదటి సభ్యుడు బాల్యం జీవత్రామ్ అని కూడా పిలుస్తారు భగవాన్ దాస్ కృపాలాని 1888 లో బ్రిటిష్ ఇండియాలోని సింధు రాష్ట్రంలోని హైదరాబాద్లో జన్మించినాడు పూణేలోని కళాశాలలో విద్యను అభ్యసించిన తర్వాత గాంధీ దక్షిణాఫ్రికా నుండి తిరిగి వచ్చిన నేపథ్యంలో స్వాతంత్ర ఉద్యమంలో చేరడానికి ముందు ఆయన పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేసినాడు 1912 నుండి 1917 వరకు కృపాలని బీహార్లోని ముజఫర్పూర్ లో ఉన్న ఎల్ ఎస్ కళాశాలలో అప్పట్లో గ్రీయర్ బీబీ కళాశాలలగా పిలువబడేది ఆంగ్లం మరియు చరిత్ర అధ్యాపకుడిగా పనిచేసినాడు కృపాలాని 1920 లో ప్రారంభం లో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాలుపంచుకున్నాడు ఆయన గుజరాత్ మరియు మహారాష్ట్రలోని గాంధీ ఆశ్రమాలలో సాంఘిక సంస్కరణల మరియు విద్య కార్యక్రమాలలో పని చేసినాడు ఆ తరువాత బోధించడానికి మరియు కొత్త ఆశ్రమాలను నిర్వహించడానికి ఉత్తర భారత దేశంలోని బీహార్ మరియు యునైటెడ్ ప్రైవసీలకు వెళ్లాడు శాసన ఉల్లంఘన ఉద్యమాల సమయంలో మరియు బ్రిటిష్ రాజుకు వ్యతిరేకంగా నిరసనలు నిర్వహించడం దేశద్రోహరచనలు ప్రచురించడం వంటి చిన్న చిన్న సందర్భాలలో ఆయన అనేకసార్లు అరెస్టు అయ్యాడు కాంగ్రెస్ నాయకుడు కృపాలని 1928 నుండి 19 29 లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో చేరి దాని ప్రధాన కార్యదర్శిగా అయ్యాడు కృపాలాని యొక్క దశాబ్దానికి పైగా కాంగ్రెస్ పార్టీ ఉన్నత వ్యవహారాల లో ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమాల నిర్వహణలో ప్రముఖంగా పాలుపంచుకున్నాడు కృపాలాని భారత మధ్యంతర ప్రభుత్వంలో 1946 నుండి 1947 మరియు భారత రాజ్యాంగ సభలో పనిచేసినాడు ఈ సమయంలో ఆయన అబ్దుల్ హసిం మరియు శరత్బోసుల ఉమ్మడి బెంగాల్ ప్రతిపాదనను తిరస్కరించి బెంగాల్ మరియు పంజాబ్ ల విభజనకు పిలుపునిచ్చాడు ఆయన 12 సంవత్సరాల పాటు ఐఎన్సి ప్రధాన కార్యదర్శిగా పనిచేసినాడు ఆయనకు విద్యారంగంలో పనిచేసిన అనుభవం ఉంది మరియు ఐ ఎన్ జి ని పునర్ని ఉంచడానికి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు విధానపరమైన విషయాలపై పార్టీకి ప్రభుత్వానికి మధ్య తలెత్తిన వివాదాలు ప్రభుత్వంలోని సహచరులతో ఆయన సంబంధాలను ప్రభావితం చేసినాడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా మరియు 1956 ఎన్నికలలో వల్లభాయ్ పటేల్ మరియు జోహర్ లాల్ నెహ్రూ ఇద్దరితోనూ సైద్ధాంతికంగా విభేదాలు ఉన్నప్పటికీ 1947లో భారత స్వాతంత్రం చుట్టూ ఉన్న కీలక సంవత్సరాలకు ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు జనవరి 1948లో గాంధీ హత్య తర్వాత అన్ని నిర్ణయాలలో పార్టీ అభిప్రాయాలను కోరాలన్న ఆయన డిమాండ్ను నెహ్రూ తిరస్కరించినాడు పటేల్ మద్దతుతో నెహ్రూ కృపాలానితో మాట్లాడుతూ విస్తృత సూత్రాలు మరియు మార్గదర్శకాలను నిర్దేశించి హక్కు పార్టీకి ఉన్నప్పటికీ ప్రభుత్వ రోజువారి వ్యవహారాలలో దానికి జోక్యం చేసుకునే అధికారం ఇవ్వలేదని చెప్పినాడు తరువాత జీవితం 1972 నుండి 1973లో అప్పటి భారత ప్రధాని నెహ్రూ కుమార్తె అయిన ఇందిరాగాంధీ యొక్క రోజు రోజుకు పెరుగుతున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆయన ఆందోళన చేశారు గాంధీ పాలన నియంతృత్వంగా ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారిందని కృపాలని మరియు జయప్రకాశ్



నారాయణ భావించినాడు తన ఎన్నికల ప్రచారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారని ఆరోపణలపై ఆమెకు శిక్ష పడటం ఆమె రాజకీయ వ్యతిరేకతను మరియు ఆమె విధానాలపై ప్రజల అసంతృప్తిని మరింత తీవ్రతరం చేసింది జయప్రకాష్ నారాయణతో కలిసి కృపాలని అహింసాత్మక నిరసన మరియు శాసన ఉల్లంఘన కోసం పిలుపునిస్తూ దేశవ్యాప్తంగా ప్రకటించినాడు ఆయన రెచ్చగొట్ట డంలో సహాయపడిన గల నిరసనలను ఫలితంగా ఎమర్జెన్సీ ప్రకటించినప్పుడు 1975 జూన్ 26 రాత్రి అరెస్టు చేయబడిన మొదటి ప్రతిపక్ష నాయకులలో 80 ఏళ్ల వయసున్న కృపాలని కూడా ఒకరు ఆయన ఎమర్జెన్సీ తట్టుకుని నటించేటువంటి ఎన్నికలలో జనతా పార్టీ విజయంతో స్వాతంత్రం తరువాత ఏర్పడిన మొదటి కాంగ్రెస్ ఇతర ప్రభుత్వాన్ని చూసేంత కాలం జీవించినాడు ఇద్దరు అనుభవజ్ఞుడైన నాయకులుగా ఆయన మరియు నారాయణ లను ప్రధానమంత్రి కాబోయే కొత్త పార్టీ పార్లమెంటరీ నాయకుడిని ఎన్నుకోమని కోరగా వారు మురారి దేశాన్ని ఎన్నుకున్నారు ఆచార్య కృపాలా అని 19 మార్చి 1982 రోజున అహ్మదాబాద్ లోని సివిల్ హాస్పిటల్ లో 93 సంవత్సరాల వయసులో మరణించినాడు అతని 101 జయంతిని పురస్కరించుకొని 1989 నవంబర్ 11 రోజున తపాలా శాఖ ఒక తపాలా బిళ్ళను జారీ చేసింది ఈరోజు జిబి కృపాలాని గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

డాక్టర్ ఇంద్ర జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :11 సుమారు 100 మంది రక్తదానం.. రక్తదానం ప్రాణదానంతో సమానమని చాటిన దాతలు సదాశివపేట పట్టణంలోని సాయిరాం హాస్పిటల్లో డాక్టర్ ఇంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించగా, సుమారు 100 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సంతోష్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ ఇంద్రకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడీ టీచర్ నియామకాలు -- ఇంటర్వ్యూల నిర్వహణకు తేదీలు ఖరారు.





మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. చేఫ్ ఎడిటర్. జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లాలో అంగన్వాడీ టీచర్ నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్లో అర్హత సాధించిన అభ్యర్థులలో, ప్రతి అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి మెరిట్ ప్రాతిపదికన 1:3 నిష్పత్తిలో టాప్ ముగ్గురు అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో క్రింది తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి.? లి13.11.2026 (శుక్రవారం):లి చేవెళ్ల మరియు ఇబ్రహీంపట్నం డివిజన్లు. ? లి14.11.2026 (శనివారం):లి కందుకూరు మరియు రాజేంద్రనగర్ డివిజన్లు. ? లి16.11.2026 (సోమవారం):లి షాద్నగర్ డివిజన్. సంబంధిత ప్రాజెక్టుల సీడీపీఓ లు ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు వ్యక్తిగతంగా సమాచారం అందజేస్తారు. కావున, ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరూ వారికి కేటాయించిన తేదీన నిర్ణీత సమయానికి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది. లిజిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారిలి లిరంగారెడ్డి జిల్లాలి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 11 నవంబర్ 18 88 రోజున జన్మించినాడు మరణము 22 ఫిబ్రవరి 1958 రోజున మరణించినాడు స్వాతంత్ర సమరయోధులు భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అతని అసలు పేరు మహియుద్దీన్ అహ్మద్ అబ్దుల్ కలాం అనేది బిరుదు ఆజాద్ కలం పేరు ఆలియా బేగం కైరుద్దీన్ అహ్మద్లకు 11 నవంబర్ 1888 రోజున మక్కాలో జన్మించినాడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర సమర ముఖ్య నాయకులు ఒకడు అతను ప్రఖ్యాత పండితుడు కవి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ అరబిక్ ఇంగ్లీష్ ఉర్దూ హిందీ పర్షియన్ బెంగాలీ మొదలు అనేక భాషలలో ప్రారంభించారు భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలు పాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేశాడు బాల్యం విద్య మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో 11 నవంబర్ 1888 రోజున జన్మించినాడు అతని వంశస్థులు బాబర్ రోజుల్లో ఏరాత్ ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం చెందిన వారు ఆజాద్ ముస్లిం పండితులు లేదా మౌలానాల వంశం నుండి వచ్చినాడు అతని తల్లి ఒక అరబ్ షేక్ మొహమ్మద్ జహీర్ వర్తి అతని మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం హైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు 1890 లో ఆయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు ఆజాద్ సాంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించినాడు అతని వ్యక్తి ఇంట్లోని సాగింది మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించినారు ఆజాద్ మొదట అరబిక్ పెర్సన్ నేర్చుకున్నాడు తర్వాత తత్వశాస్త్రం రేఖ గణితం గణితం బీజగణితం అభ్యసించినాడు శివ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్ ప్రపంచ చరిత్ర రాజకీయాలు నేర్చుకున్నాడు ఆజాద్ మౌలానా ఆగుటకు కావలసిన మత శిక్షణ పొందినాడు అతను దివ్య ఖురాన్ పై భాష్యం రాసినాడు యువకుడిగా జీవిత గమనం అతను జమాలు ఇస్లామిక్ సిద్ధాంతాలలో అలీ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచన ఆసక్తి చూపేవాడు ఇస్లామిక్ భావాలతో అతను అబ్ఘనిస్తాన్ ఇరాక్ ఈజిప్ట్ చెలియా టర్కీ సందర్శించినాడు ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వం స్థాపనకు పోరాటం సలుపుతున్న నిర్వాసిత విప్లవకారులను కలుసుకున్నాడు ఈజిప్టులో అతను షేక్ మహమ్మద్ అబ్దుల్ నయీమ్ భాష వంటి ప్రపంచంలోనే ఇతర విప్లవకారులను కలుసుకున్నాడు అతను కాగ్నిటీలో యంగ్ టర్క్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయ వాద విప్లవవాదిగా రూపాంతరం చెందినాయి విదేశాల నుంచి తిరిగి వచ్చిన అనంతరం ఆజాద్ బెంగాల్ కు చెందిన అరవింద గోష్ శ్రీ శ్యామ్ సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టినాడు విప్లవాత్మక చర్యలు బెంగాల్ బీహార్లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసిన రెండు సంవత్సరాల లోపల మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉత్తరభారతం బాంబే లాంటి ప్రాంతాలను రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసినారు ఆ సమయంలో విప్లవవాసులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగినారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశ స్వాతంత్ర పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించినాడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పో గొట్టడానికి ప్రయత్నించినాడు రాజకీయ జీవితం 1912లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ వార్త పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించాడు అల్ హిలాల్ మార్లే మింటూ సంస్కరణ ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదురుచడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది ఆల్ హిలాల్ అతివాద భావాలల ఒక విప్లవాత్మక ధ్వని గా మారింది ప్రభుత్వం ఏర్పాటు వాద భావనాల ప్రచారకులుగాలను భావిస్తుంది ప్రభుత్వం దానిని 1914లో నిషేధించింది జాతీయ వాదం హిందూ ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను అల్ బలగ్ ప్రారంభించినాడు 1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించినది రాంచీలో ఆజాద్ను నిర్బంధించినారు ఆ తరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేశారు విడుదల తర్వాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచినాడు ఖలీఫా ఉద్యమం ప్రధాన లక్ష్యం ఖలీఫా తిరిగి రాజుగా ప్రకటించడం జాతీయ కాంగ్రెస్లో చేరిక మూలాన అబ్దుల్ కలామ్ ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమం ను సమర్థించి 19 భారత జాతీయ కాంగ్రెస్లో చేరినాడు అతను ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడిగా 1923 లో ఎన్నికయ్యాడు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ 1940 రాంఘడ్ లో కాంగ్రెస్



అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు అతను విభజనకు వ్యతిరేకి విభజన అతని కలలను నాశనం చేసింది హిందువులు ముస్లింలు కలిసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతని విపరీతంగా బాధించింది జైలు జీవితం మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930లో అరెస్టు అయ్యాడు అతనిని ఒక సంవత్సరం పాటు మీరు జైల్లో ఉంచినారు ఖిలాఫత్ ఉద్యమం సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించినాడు మరణము 22 ఫిబ్రవరి 1958 రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మరణించినాడు ఈరోజు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1956 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

కుషాయిగూడ బస్ స్టాప్ సమస్యపై స్పందించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

-- ట్రాఫిక్ రాజాకి ఫోన్ చేసి తక్షణ చర్యలకు ఆదేశం.



కుషాయిగూడ, నవంబర్ 11: సుమారు 80 సంవత్సరాల చరిత్ర కలిగిన కుషాయిగూడ బస్ స్టాప్‌ను పరిరక్షించి, గతంలో మాదిరిగా అన్ని బస్సుల రాకపోకలు కొనసాగించాలని కోరుతూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, కుషాయిగూడ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారికేడ్ల కారణంగా బస్ స్టాప్ లో బస్సులు తిరిగి వెళ్లేందుకు అవకాశం లేక కోఠి వైపు వెళ్లే 3ఖ బస్సులు, సికింద్రాబాద్ వైపు వెళ్లే 15, 17 నంబర్ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయని వివరించారు. ప్రస్తుతం 117 నంబర్ బస్సు మాత్రమే పరిమితంగా నడుస్తుండటంతో కుషాయిగూడతో పాటు పరిసర 25 నుంచి 30 కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వృద్ధులు, దివ్యాంగులు ఈ బస్ స్టాప్‌పై ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారని, బస్సులు నిలిచిపోవడం వల్ల వారు అదనపు ప్రయాణ భారం, సమయ వృథాతో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యపై మందముల పరమేశ్వర్ రెడ్డి గారు వెంటనే స్పందించి సంబంధిత ట్రాఫిక్ ఉన్నతాధికారులు రాజా గారికి ఫోన్ చేసి, కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద బస్సుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రజల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి గారికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే సంబంధిత ట్రాఫిక్ అధికారులు కూడా ఈ సమస్యపై త్వరితగతిన చర్యలు తీసుకొని గతంలో మాదిరిగా అన్ని బస్సులు కుషాయిగూడ బస్ స్టాప్‌కు వచ్చి వెళ్లేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కొడకండ్ల యాదయ్య, చల్లా వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, నలచెరువుల జనార్దన్, పిట్ల రాజు ముదిరాజ్, దయానంద్, గోపి అన్న, బన్నాపురం నాగరాజు, దూసరి శంకర్ గౌడ్, నాగరాజు, అలాగే కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కూరెల్లి రాఘవేందర్ గౌడ్, మరియు కుషాయిగూడ వర్తక వ్యాపారులు రాములు సేటు, వీర బాబు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కోతులు, కుక్కల స్వైరవిహారం!

ఉదయం వాకింగ్‌కు వెళ్లాలంటేనే వణుకుతున్న పట్టణ ప్రజలు.. పిల్లలను బయటకు పంపాలంటే భయం!

రామసముద్రం కట్ట పరిసరాల్లో గుంపులుగా కోతులు.. వీధుల్లో గుంపులుగా కుక్కలు

ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి పట్టణ శివార్లలో వదిలేస్తున్నారనే ఆరోపణలు

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే మున్సిపల్ అధికారులు స్పందించాలి

దుబ్బాక, నవంబర్ 11: ఒకవైపు కోతుల గుంపులు.. మరోవైపు వీధి కుక్కల స్వైరవిహారం! ప్రశాంతంగా జీవించాల్సిన పట్టణ ప్రజలకు ఇప్పుడు అడుగడుగునా భయమే ఎదురవుతోంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో కోతులు, వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్లాలన్నా, చిన్నారులను బయటకు పంపాలన్నా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రామసముద్రం కట్ట వద్ద కోతుల రాజ్యం!

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 11: దుబ్బాక పట్టణంలోని రామసముద్రం కట్ట పరిసర ప్రాంతాల్లో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఎక్కడ చూసినా గుంపులుగుంపులుగా కోతులు ఇళ్లపై, వీధుల్లో సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు వందల సంఖ్యలో కోతులను తీసుకొచ్చి పట్టణ శివార్లలో వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అవి క్రమంగా నివాస ప్రాంతాల్లోకి చేరుకుని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

చిన్నారులను బయటకు పంపాలంటేనే భయం!

ఇళ్లపై కోతుల గుంపులు తిష్టవేయడంతో చిన్నారులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపలేని పరిస్థితి నెలకొంది. ఎప్పుడు కోతులు మీదకు వస్తాయోనన్న భయంతో తల్లిదండ్రులు పిల్లల వెంట తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీధి కుక్కలతో మరో తలనొప్పి!

కోతుల బెడదకు తోడు వీధి కుక్కల సమస్య కూడా పట్టణ ప్రజలను కలవరపెడుతోంది. ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకొచ్చి దుబ్బాక పట్టణంలో వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రహదారులపై గుంపులుగా సంచరిస్తున్న కుక్కల కారణంగా పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, సాయంత్రం పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అధికారులు మేల్కొనేది ఎప్పుడో?

ప్రజలకు ఇంతటి ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పట్టణవాసులు కోరుతున్నారు. కోతులు, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇతర ప్రాంతాల నుంచి



జంతువులను తీసుకొచ్చి పట్టణ శివార్లలో వదిలేయకుండా పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు భద్రత కల్పించేలా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే మున్సిపల్ యంత్రాంగం బాధ్యత. సమస్య తీవ్రరూపం దాల్చి ప్రమాదాలు చోటుచేసుకోకముందే అధికారులు మేల్కొని చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు



మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఎం ఎస్ ఎఫ్ ద్వారానే మాదిగ విద్యార్థుల సమస్యలు పరిష్కారం. ఉన్నత విద్యతోనే ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అన్ని రంగాల్లో రాణిస్తారు ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ ఎర్ర కృష్ణ మాదిగ మహేశ్వరం మండల మాజీ అధ్యక్షులు ఎర్ర గణేష్ ఎర్ర నవీన్ కుమార్ మాదిగ రంగారెడ్డి జిల్లా ఎం ఎస్ ఎఫ్ కో ఇన్చార్జి . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏమేసేఫ్ స్పెషల్ డ్రైవ్ నూతన కమిటీల ప్రక్రియలో భాగంగా మహేశ్వరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మాదిగ విద్యార్థుల చైతన్య సమావేశాన్ని నిర్వహించి. ఎం ఎస్ ఎఫ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ ఎర్ర నవీన్ కుమార్ మాదిగ నియామక పత్రం అందచేశారు అధ్యక్షులు గా డొక్కు అంజలి మాదిగ బీకాం సెకండ్ ఇయర్ అధికార ప్రతినిధిగా ఎర్ర మానస మాదిగ బీకాం ఫస్ట్ ఇయర్ లిఉపాధ్యక్షులుగా ఆదిరాల సుస్మిత మాదిగ బి ఏ లిప్రధాన కార్యదర్శిగా వరుణ్ బి కం కోశాధికారిగా ప్రశాంత్ కుమార్ బి కామ్ ఫస్ట్ ఇయర్ అధికార ప్రతినిధిగా కాసగళ్ళ మానస లను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 11: దుబ్బాక మండల కేంద్రంలో పెద్ద గుండవెల్లి గ్రామంలో సద్ది అనశవ్వ,అంజిరెడ్డి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడుదురి నరేందర్ రెడ్డి, దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, కొండె గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు రామకృష్ణ, రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొందుగుల బాబు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ నగరాల హవా..

విశాఖకు అగ్రతాంబూలం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' వార్షిక సర్వేలో ఆంధ్రప్రదేశ్ నగరాలు ఘన విజయం సాధించాయి. దేశవ్యాప్త స్వచ్ఛతా ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు నగరాలు జాతీయ స్థాయిలో పురస్కారాలను కైవసం చేసుకున్నాయి. ఓవరాల్ విభాగంలో విజయవాడ దేశంలోనే మూడో అత్యంత స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులను అందజేశారు. వివిధ జనాభా వర్గాల వారీగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లోనూ ఏపీ నగరాలు ముందంజలో నిలిచాయి. 10 లక్షలకు పైగా జనాభా కలిగిన నగరాల విభాగంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ఈ విభాగంలో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రెండో స్థానంలో, ఉత్తరప్రదేశ్‌లోని లక్నో మూడో స్థానంలో నిలిచాయి. అలాగే 3 లక్షల నుంచి 10 లక్షల లోపు జనాభా ఉన్న నగరాల కేటగిరీలో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ కేటగిరీలో ఉజ్జయిని మొదటి స్థానం, చండీగఢ్ రెండో స్థానం సాధించాయి. ఓవరాల్ ర్యాంకింగ్స్ పరిశీలిస్తే.. మహారాష్ట్రకు చెందిన నవీ ముంబై దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మొదటి స్థానాన్ని దక్కించుకుంది. గుజరాత్‌కు చెందిన సూరత్ రెండో స్థానంలో నిలవగా, విజయవాడ మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. గత ఎనిమిదేళ్లుగా స్వచ్ఛ నగరాల ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చిన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ నగరం ఈసారి టాప్ స్థానాల్లో చోటు దక్కించుకోలేకపోవడం గమనార్హం. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

మహాన్ న్యూస్

సోనియా గాంధీ ఆత్మకథ ఆధారంగా సినిమా తీస్తాను- జగ్గారెడ్డి

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్: 11
సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలు సోనియా గాంధీ తాను స్వయంగా రాసిన 'బిలాంగింగ్– ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం పై జగ్గారెడ్డి కీలక ప్రకటన సినిమా నిర్మాణం పై 50 మందితో కమిటీ ఏర్పాటు చేస్తాను ?సీఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేతుల మీదుగా షూటింగ్ పారంభింపజేస్తా సముద్రమంత లోతున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయాన్ని సోనియాగాంధీ అధ్యయనం చేశారు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను దేశం కోసం ముందుకు నడిపిస్తున్న ఘనత ఆమెదే కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ స్వయంగా రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ఆధారంగా ఆమె జీవితాన్ని తెలుగులో తెరకెక్కిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ చిత్రానికి సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలుగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాణానికి రూ.2 కోట్లు ఇస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ జులకంటి ఆంజనేయులు ప్రకటించారు. 50 మందితో కమిటీ సినిమా నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేందుకు 50 మందితో కమిటీ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు. ఈ కమిటీని గాంధీ భవన్ పీఆర్వో హరిప్రసాద్ పర్యవేక్షిస్తారని జగ్గారెడ్డి తెలిపారు.నాయకులు నిధులు సిద్ధం చేసుకోవాలని కోరారు. "ఎన్నికలకు ఖర్చు పెడతారు కదా. దీన్నీ అలాంటి ఖర్చుగానే అనుకోండి. బడ్జెట్ సమీకరించి, మంచి దర్శకుడిని ఎంపిక చేద్దాం" అని కార్యకర్తలతో అన్నారు. ఏర్పాట్లు పూర్తయ్యాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఆహ్వానించి, వారి చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. సోనియాగాంధీ జీవితాన్ని కార్యకర్తలు మరింత దగ్గరగా తెలుసుకునేందుకు ఆమె పుస్తక ప్రతులను తెప్పించి పంపిణీ చేస్తామన్నారు. కుటుంబ జీవితం నుంచి రాజకీయ ప్రస్థానం వరకు ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్‌గాంధీ భార్యగా, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీలకు తల్లిగా సోనియాగాంధీ జీవితంలోని వివిధ దశలను సినిమాలో చూపిస్తామని జగ్గారెడ్డి చెప్పారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హత్యలతో కుటుంబం ఎదుర్కొన్న విషాదం, ఆ తర్వాత సోనియా ఎదుర్కొన్న కష్టాలు, రాహుల్, ప్రియాంకలను పెంచిన తీరు, ఆమె రాజకీయ ప్రస్థానాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామన్నారు. ఎన్నో మతాలు, కులాలు, భాషలతో కూడిన భారతదేశంలో సోనియాగాంధీ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని చెప్పారు. "సముద్రం ఎంత లోతో, కాంగ్రెస్ రాజకీయ వ్యవస్థ అంత లోతైనది. ఆ రాజకీయాలను సోనియాగాంధీ అధ్యయనం చేశారు" అని వ్యాఖ్యానించారు. ఆమెది విజయవంతమైన రాజకీయ జీవితమని అన్నారు. ప్రధాని పదవిని వదులుకోవడం చరిత్ర సోనియాగాంధీకి ప్రధాని రాజీవ్‌గాంధీ మరణానంతరం పీవీ నరసింహారావు ప్రధాని అయిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లో సోనియా ఆపదవిని ఆశించలేదని చెప్పారు. యూపీఏ అధికారంలోకి వచ్చాక సోనియాగాంధీని ప్రధానిగా ఉండాలని పార్టీ నేతలు కోరినా, ఆమె ఆ పదవిని స్వీకరించకుండా మన్మోహన్‌సింగ్‌కు అవకాశం ఇచ్చారని



పేర్కొన్నారు. ప్రధాని అయ్యే అవకాశాన్ని ఆమె వదులుకోవడం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని అభిప్రాయపడ్డారు. సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్, రాహుల్‌గాంధీల ఆలోచనల నుంచి ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకుందని జగ్గారెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం నుంచి మళ్లీ ప్రధాని రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనేది సోనియాగాంధీ ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వానికి రెండు కళ్లు
-- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల మహాన్ న్యూస్ వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్, రుద్రంగి, కోనరావుపేట మండలాల్లో గిరిజన తండాలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.19 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి కథలాపూర్ మండలంలో మొత్తం రూ.13.10 కోట్లతో చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా భూషణ్ రావుపేట మెయిన్ రోడ్డు నుంచి కోనాపూర్ వాసం గుట్ట తండా వరకు రూ.1.20 కోట్లతో, భూషణ్ రావుపేట కండ్ల బాట నుంచి రాజారాం తండా వరకు రూ.3.60 కోట్లతో, ఇప్పపల్లి గ్రామం నుంచి తండా వరకు రూ.3 కోట్లతో, కలికోట మెయిన్ రోడ్డు నుంచి పోతారం లొంక రామన్న తండా వరకు రూ.5.30 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ గిరిజన తండాలు, గూడాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆర్టికల్ 275(1) కింద గిరిజన ప్రాంతాలకు అదనపు నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి కీలక సూచనలు చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల విమర్శలకు మంత్రి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విమర్శలు చేయడం కాదని, పదేళ్ల పాలనలో పేదలకు ఏం చేశారో చెప్పాలని కేటీఆర్, హరీశ్ రావులను ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేములవాడ నియోజకవర్గంలో సుమారు 3,500 మంది పేదలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా సుమారు రూ.175 కోట్ల మేర పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. మరో విడతలో 2,000 ఇళ్లను మంజూరు చేశామని, వీటి కోసం అదనంగా సుమారు రూ.100 కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గత పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నేడు పేద కుటుంబాలు సన్నబియ్యంతో తమ పిల్లలకు భోజనం పెడుతూ సంతోషంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలతో పాటు పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి



నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ అందించడం, విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్నవేనని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ స్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను మంత్రి తప్పుబట్టారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా రాజకీయ హుందాతనాన్ని పాటించాలని సూచించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సుమారు రూ.1,500 కోట్ల నిధుల అంశంపై కూడా ఆ పార్టీ నాయకత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముందుగా ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి, ఎక్కడికి వెళ్లాయో వివరించాలని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌కే పరిమితం కాకుండా కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడు ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడతారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట మేజర్ నుంచి వాసంత గుట్ట తండా వరకు, భూషణరావుపేట కండ్లబాట నుంచి చింతకుంట మీదుగా రాజారాం తండా వరకు, ఇప్పపల్లి నుంచి ఇప్పపల్లి తండా వరకు, కలిగోట నుంచి పోతారం తండా వరకు, రుద్రంగి మండలంలోని కుక్కల గండి తండా, దశరథ నాయక్ తండా వద్ద బ్రిడ్జి నిర్మాణం,కోనరావుపేట మండలంలోని బూక్యారెడ్డి తండా నుంచి హనుమాన్ తండా వరకు రహదారులు, బ్రిడ్జిల నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, పనులకు భూమిపూజ చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సమాంతరంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టినప్పటికీ ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, పెన్షన్లకు సంబంధించి కూడా ఈ వారంలో కీలక నిర్ణయం అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, అయినప్పటికీ ప్రతిపక్ష నేతలు హరీశ్ రావు, కేటీఆర్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వారు నేడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కథలాపూర్, మేడిపల్లి, కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పనులను కూడా ప్రజా ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.80 కోట్లకు పైగా నిధులు కేటాయించడంతో పాటు ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ మూడు మండలాల్లో భూగర్భ జలాలు పెంపొందించేలా కుడి, ఎడమ కాలువల నిర్మాణ పనులను కూడా చేపడతామని వెల్లడించారు. గతంలో కలిగోట సూరమ్మ ప్రాజెక్టు సాధన కోసం కాంగ్రెస్ నాయకులు అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి ప్రాజెక్టు కోసం పోరాడిన సందర్భాలను వివరించారు. ప్రాజెక్టు సాధన కోసం తాము 37 సార్లు నిరసనలు తెలిపినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, నాయకులను అరెస్టులు చేసి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేసిందని అన్నారు. గతంలో కేవలం శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులకు నేడు నిధులు మంజూరు చేసి, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, బ్రిడ్జిల నిర్మాణంతో పాటు గిరిజన సంక్షేమానికి మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. గిరిజన తండాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు నియోజకవర్గ ప్రజలు, గిరిజనుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుత్బుల్లాపూర్ వివిధ పార్టీల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన సొంటి రెడ్డి పున్నారెడ్డి టి పి సి సి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్(జన్మదినం వేడుకల సందర్భం).



మహా న్ న్యూస్ నవంబర్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కూర రవీందర్ గౌడ్.
హృదయపూర్వక ధన్యవాదములు. నా పుట్టినరోజు సందర్భంగా స్వయంగా వచ్చి కలిసిన వారికి ఫోన్ కాల్స్ వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులకు రాజకీయ నాయకులకు మీడియా మిత్రులకు ప్రథమ చికిత్స వైద్యులకు(ఆర్ఎంపి, పి.ఎం.పి) ల కు-- కుత్బుల్లాపూర్ ఆరోగ్య విభాగానికి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు గురువులకు నా శిష్యులకు నా జన్మదిన సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదములు. ఇట్లు/ సొంటి రెడ్డి పున్నారెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి .

డాక్టర్ ఇంద్ర జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరంలిలి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :11 సుమారు 100 మంది రక్తదానం.. రక్తదానం ప్రాణదానంతో సమానమని చాటిన దాతలు సదాశివపేట పట్టణంలోని సాయిరాం హాస్పిటల్‌లో డాక్టర్ ఇంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించగా, సుమారు 100 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సంతోష్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ ఇంద్రకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఆదేశం.



మహా న్ న్యూస్ నవంబర్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం/ మేడ్చల్ జిల్లా:... బాచుపల్లి ల్యాండింగ్ సీలింగ్ వివాదం, భూ కబ్జాదారులు మరియు తదితర భూముల విషయాల లో ప్రభుత్వ భూములు స్వాధీనంలో నిర్లక్ష్యం హైకోర్టు ఆదేశాల మేరకు వ్యక్తిగతంగా హాజరు కాకపోవడం పై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్వయంగా హాజరుకావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

డిసెంబర్ 11న శివాలయం నుండి మహా పాదయాత్ర శివ భక్తులతో కొలుకుల జగన్ బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్.



మహాన్ న్యూస్ నవంబర్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
జగదీర్ గుట్ట:.... ఆధ్యాత్మిక చింతన తోనే ప్రతి ఒక్కరు ప్రశాంత జీవనం పొందుతారు అని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ జగన్ అన్నారు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని మంగళవారం డివిజన్ పరిధి మగ్దుం నగర్ లోని శ్రీ శివ సీతారామాంజనేయ దేవస్థానంలో ఆయన(జగన్ గురు స్వామి) ఆధ్వర్యంలో సుమారు 115 మంది శివదీక్ష మాల ధారణ ధరించారు సంఘ సేవకులు కొలుకుల(బండి) సత్యనారాయణ నేతృత్వంలో సాయిబాబా కళ్యాణ మండపంలో మంగళవారం నుండి డిసెంబర్ 11 వరకు నిర్వహించుచున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శివయ్య, అయ్యప్ప స్వాముల మాల ధారణ వేయడం వల్ల భక్తి భావం పెరిగి ప్రశాంతత పొందుతారు అన్నారు అనంతరము డిసెంబర్ 11న శివాలయం నుండి మహా పాదయాత్రగా శివ స్వాములతో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ బి ఆర్ ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్ సీనియర్ నాయకులు సుధా గాని మల్లేష్ గౌడ్ దూదుల పాపుల గౌడ్ పాపిరెడ్డి సుధ గాని గుంజ మహంకాళి ద్రౌపతి సంపత్ రెడ్డి ఆకుల వినోద్ కుమార్ కె మహేష్ నరసింహారెడ్డి గండిరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్